క్లుప్తంగా

వాహనాల తనిఖీ

హస్తినాపురం: రాచకొండ పోలీస్ కమిషనర్ సుధీర్‌బాబు ఆదేశాల మేరకు వనస్థలిపురం పోలీస్‌స్టేషన్ పరిధిలోని సాగర్‌కాంప్లెక్స్ ప్రాంతంలో వనీఐ తోట మహేశ్ ఆధ్వర్యంలో కార్డన్ సెర్చ్ నాకాబందీ నిర్వహించారు. వర్షం ప్రభావం లేని ప్రాంతాలను ఎంచుకుని ట్రాఫిక్‌కు అంతరాయం కలగకుండా నాగార్జున సాగర్ జాతీయ రహదారిపై పోలీసులు వాహనాలను తనిఖీ చేశారు. ప్రజల సహకారంతో ఈ నాకాబందీ శాంతియుతంగా కొనసాగుతుందని, ప్రజల భద్రత కోసం అవసరమైతే రాబోయే రోజుల్లో ఇలాంటి తనిఖీలు కట్టుదిట్టంగా కొనసాగిస్తామని సీఐ తెలిపారు. 306 వాహనాలు తనిఖీ చేసి 25 వాహనాలకు రూ. 10 వేల జరిమానా విధించడం జరిగిందని , అనుమానిత వ్యక్తులను గుర్తించి వేలిముద్రలు సేకరించామన్నారు. తనిఖీల్లో క్రైమ్ సీఐ రాజేశ్, ఎస్సైలు, ఏఎస్సైలే, సిబ్బంది పాల్గొన్నారు.

అభివృద్ధి పనుల పరిశీలన



రోడ్డు పనులను పరిశీలిస్తున్న కార్పొరేటర్ రాజశేఖర్‌రెడ్డి

లింగోజిగూడ: సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానని లింగోజిగూడ డివిజన్ కార్పొరేటర్ దర్పల్లి రాజశేఖర్‌రెడ్డి అన్నారు. లింగోజిగూడ డివిజన్‌లోని ఎస్బిహెచ్ నెంబర్-3లో జరుగుతున్న సీసీ రోడ్లు పనులను ఆయన కాలనీ వాసులతో కలిసి శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కాలనీలోని రోడ్డు నెంబర్ 1,2,3,4,5లో సుమారు రూ.72 లక్షల వ్యయంతో సీసీ రోడ్ పనులు జరుగుతున్నాయి. రోడ్డు నెంబర్ 1,2 ఇప్పటికే పూర్తి కాగా, రోడ్ నెంబర్ 3, 4, 5 పనులు మరో రెండు మూడు రోజుల్లో పూర్తవుతాయన్నారు. రోడ్లు, ఖాళీ స్థలాల్లో చెత్త వేయరాదని సూచించారు. ఈ కార్యక్రమంలో బాలచందర్‌గౌడ్, వెంకటరెడ్డి, మధుసూదన్ రెడ్డి, సురేష్, శ్రీనివాస్, రామోజీ పాల్గొన్నారు.

ఘనంగా కాటమయ్య బోనాలు

మన్సూరాబాద్: నాగోలు డివిజన్ పరిధి ప్రెస్‌కాలనీలోని కంఠమేశ్వరస్వామి (కాటమయ్య) బోనాల ఉత్సవాలు మన్సూరాబాద్ గౌడ సహకార సంఘం అధ్యక్షుడు, ఆలయ కమిటీ చైర్మన్ పాతూరి శ్రీధర్‌గౌడ్ ఆధ్వర్యంలో శనివారం ఘనంగా జరిగాయి. ఎల్‌బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి, మన్సూరాబాద్ మాజీ కార్పొరేటర్ కొప్పుల విఠల్‌రెడ్డి, బీఆర్ఎస్ యువనేత జక్కిడి రఘువీర్‌రెడ్డి హాజరై కంఠమేశ్వరస్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రమేష్‌గౌడ్, వెంకటస్వామిగౌడ్, నరేష్‌గౌడ్, సాయిదాస్‌గౌడ్, త్రిలోన్నాథ్‌గౌడ్, సునిల్‌గౌడ్, స్వాత్విక్‌గౌడ్, అనిల్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

జీఎస్ఐలో..

జియోలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా (జీఎస్ఐ)లోని పెద్దమ్మగుడిలో జీఎస్ఐ ఎస్సీ, ఎస్టీ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శనివారం బోనాల ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. జీఎస్ఐ డీడీజీ ఎల్‌పీసింగ్ హాజరై ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో డీడీజీలు సత్యనారాయణ్ మహాపాత్రో, డైరెక్టర్ హరమోహన్ మిశ్రా, బెనర్జీ, సైలేంద్రసింగ్, అసోసియేషన్ నేతలు ఆదర్ల మహేష్, తారకేశ్వర్‌రావు, సుధాకర్‌రావు,శేఖర్ పాల్గొన్నారు.

దరఖాస్తుల ఆహ్వానం

చంచల్‌గూడ: చంచల్‌గూడలోని ప్రభుత్వ డిగ్రీ కాలేజీలో వివిధ సబ్జెక్టులను బోధించేందుకు 10 గెస్ట్ లెక్చరర్స్ పోస్టులు ఖాళీగా ఉన్నాయని ప్రిన్సిపల్ ప్రొ. కే. ప్రవీణ్‌కుమార్ ఓ ప్రకటనలో తెలిపారు. ఇంగ్లిష్ (1), అరబిక్ (2), కామర్స్(2), కంప్యూటర్స్ (4), ఎకనామిక్స్ (ఉర్దు మీడియం-1), హిస్టరీ (ఉర్దు మీడియం -1), పొలిటికల్ సైన్స్(ఉర్దు మీడియం-1) సబ్జెక్టులలో ఆసక్తి గలవారు ఈ నెల 23న వరకు దరఖాస్తు చేసుకోవాలన్నారు.

నీటి దందాకు బ్రేక్

సాక్షి ఎఫెక్ట్..

నాగోలు: నిబంధనలకు విరుద్ధంగా నీటి వ్యాపారం చేస్తున్న నిర్వాహకులపై అధికారులు కొరడా ఝుళిపించారు. నాగోలు డివిజన్ పరిధిలో యథేచ్ఛగా నీటి దందా కొనసాగిస్తున్నా పట్టించుకునే నాథులే కరువయ్యారు. ఈ సమస్యపై ఈ నెల 17న సాక్షిలో 'యథేచ్ఛగా నీటి దందా' అనే శీర్షికతో ప్రచురితమైన కథనానికి ఉప్పల్ మండల రెవెన్యూ అధికారులు స్పందించారు. శనివారం తహిసీల్దార్ వాణిరెడ్డి ఆదేశాల మేరకు ఆర్ఐ అశ్విని, సిబ్బంది నాగోలు సహదేవ్‌సింగ్‌నగర్ సమీపంలో అక్రమంగా నీటి దందా చేస్తున్న బోర్లును సీజ్ చేశారు.



బోరును సీజ్ చేస్తున్న అధికారులు



కుంటను తలపిస్తున్న గీతానగర్ వెళ్లే దారి..



మన్సూరాబాద్ ప్రెస్‌కాలనీలో చేరిన వరద



ఆయిల్ మిల్ వద్ద పారుతున్న వరద



ఎల్‌బీనగర్ నుంచి సిరిస్ రోడ్‌లో

ఆగిన వాన.. ఆగని వరద!

జలమయమైన ఎల్‌బీనగర్, మలక్‌పేట ప్రాంతాలు

- ట్రాఫిక్‌జామ్‌తో వాహనదారుల ఇబ్బందులు
- పొంగిపొర్లుతున్న డ్రైనేజీలు
- సహాయక చర్యల్లో అధికారులు

ఎల్‌బీనగర్/నాగోలు/దిల్‌సుఖ్‌నగర్: నగరంలో శుక్రవారం రాత్రి కురిసిన భారీ వర్షంతో ఎల్‌బీనగర్ ప్రాంతంలో వివిధ బస్తీలు, కాలనీలు జలమయమయ్యాయి. ఆయా ప్రాంతాల్లో భారీగా వరద పారడంతో రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు ఎదురయ్యాయి. ఎల్‌బీనగర్ పరిధిలోని చింతల్‌కుంట, సాగర్ రింగ్ రోడ్డు, మాన్సురాబాద్, నాగోలు, బండ్లగూడ, జైపురికాలనీ, చైతన్యపురి పరిధిలో భారీగా వరద పారింది. చింతలకుంట చౌరస్తాలో వరద రోడ్లుపై రావడంతో ట్రాఫిక్ స్తంభించింది. బండ్లగూడ ప్రాంతంలోని అయ్యప్పనగర్ కాలనీలో నీరు ఇళ్లల్లో చేరింది. మలక్‌పేట్, మహేశ్వరం, యాఖుత్‌పుర నియోజకవర్గాల్లోని రహదారులు జలమయమయ్యాయి. డ్రైనేజీలు పొంగి మురుగు రహదారులపై ఏరులై పారింది. దిల్‌సుఖ్‌నగర్, మలక్‌పేట్, అక్బర్‌బాగ్, ఓల్డ్‌మలక్‌పేట్, మున్సిపల్ కాలనీ, పద్మనగర్, కాలడేర, మలక్‌పేట్ రైల్వే బ్రిడ్జి, అజంపుర, సైదాబాద్, సరూర్‌నగర్, ఆర్‌కేపురం, ఐఎస్‌సదన్, మీర్‌పేట్, జిల్లెలగూడ, కొత్తపేట్ పరిధిలోని కాలనీలన్నీ చెరువులను తలపించాయి.



బురద మయంగా పాపిరెడ్డి కాలనీ



మార్గదర్శికాలనీ రోడ్డుపై నిలిచిన వర్షపు నీరు



ఓల్డ్‌మలక్‌పేట్‌లోని పోచమ్మ ఆలయం రోడ్డుపై ప్రవహిస్తున్న వరద



మలక్‌పేట్‌లోని బ్రిడ్జి వద్ద..

భక్తులకు ఇబ్బందులు లేకుండా చూడాలి



వరద ప్రభావిత ప్రాంతాల్లో పర్యటిస్తున్న ప్రేమ్‌మహేశ్వర్‌రెడ్డి, డీసీ సుజాత

చైతన్యపురి: బోనాల పండుగకు ఆలయాలకు వచ్చే భక్తులకు ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని గడ్డిఅన్నారం కార్పొరేటర్ బద్దం ప్రేమ్‌మహేశ్వర్‌రెడ్డి అన్నారు. మార్నింగ్ వాక్‌లో భాగంగా జీహెచ్‌ఎంసీ డిప్యూటీ కమిషనర్ సుజాతతో కలిసి ఆయన వరద ప్రభావిత కాలనీల్లో పర్యటించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ.. శుక్రవారం కురిసిన భారీ వర్షానికి రహదారులు బ్లాక్ సిల్ట్, బురద రోడ్లపై నిలిచిపోయి వాహనదారులు, కాలనీల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని బోనాల ఉత్సవాలకు వచ్చే భక్తులకు ఇబ్బందులు రాకుండా రహదారులపై పేరుకుపోయిన మట్టి, రోడ్డుపై పడ్డ చెట్ల కొమ్మలను తొలగించేలా చర్యలు తీసుకోవాలని డీసీని కోరారు. ఈ కార్యక్రమంలో శానిటేషన్ డీఐ చందన, సూపర్‌వైజర్ బుచ్చయ్య, జవాన్ సాయి, రాంకి సిబ్బంది దిలీప్, దయాకర్ పాల్గొన్నారు.

పిల్లల పట్ల శ్రద్ధచూపాలి



సమావేశంలో పాల్గొన్న విద్యార్థుల తల్లిదండ్రులు

హస్తినాపురం: పాఠశాలలో తమ పిల్లలు ఏ విదంగా చదువుతున్నారో గమనించి వారిపట్ల శ్రద్ధ చూపాల్సిన అవసరం ఉందని రవీంద్రభారతి స్కూల్ ప్రిన్సిపాల్ బేబి బ్యూలా అన్నారు. హస్తినాపురం జిల్లా పరిషత్‌రోడ్డులోని రవీంద్రభారతి స్కూల్లో శనివారం విద్యార్థుల తల్లిదండ్రులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ.. విద్యార్థులకు విద్యతో పాటు క్రమశిక్షణతో కూడిన విద్యా బోధన చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో డీన్ వీరయ్య, డీఐ నిశాంత్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు అచీవ్‌మెంట్ అవార్డులు

బడంగ్‌పేట్: మాస్టర్‌మైండ్ జూనియర్ కళాశాల బడంగ్‌పేట్‌లో శనివారం అకాడమిక్ అచీవ్‌మెంట్ అవార్డ్స్-2025 కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ మేయర్ చిగురింత పారిజాత విచ్చేశారు. రాష్ట్ర స్థాయిలో ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థులకు పారిజాత చేతుల మీదుగా అవార్డులు అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ఎన్ని కష్టాలు ఎదురైనా శ్రద్ధతో చదివి మంచి మార్కులు తెచ్చుకోవడంపై విద్యార్థులను అభినందించారు. స్ఫూర్తి కాలేజీలో బీ.కామ్, బీబీఏ కోర్సుల్లో ప్రవేశం పొందిన ఆర్థిక స్తోమత లేని విద్యార్థులకు మాస్టర్‌మైండ్ ఎడ్యుకేషన్ ట్రస్ట్ పేరుతో ఫీజులు చెల్లించారు. ఐఐటీ ధన్‌బాగ్‌లో ప్రవేశం పొందిన ఇద్దరు విద్యార్థులకు రూ.10వేల చొప్పున ఆర్థికసాయం అందించారు. తండ్రి ఆటోడ్రైవర్ చనిపోవడంతో ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న విద్యార్థికి మాజీ మేయర్ పారిజాత రూ.10వేలు అందజేశారు. కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ సుదర్శన్‌రెడ్డి, సీఈవో హోళిధర్ రెడ్డి, కళాశాల చైర్మన్ డా.జగన్‌మోహన్‌రావు, సెక్రటరీ డా.పాండు, డైరెక్టర్లు నాగేంద్ర, లక్‌పతి, బాలాజీ, కామర్స్‌హెడ్ శ్రీధర్‌రెడ్డి, కాలేజ్ ప్రిన్సిపాల్స్ నవనీత, శ్రీనివాస్‌రెడ్డి, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



సమస్యల పరిష్కారానికి ఎమ్మెల్యేకు వినతి

నాగోలు: నాగోలు డివిజన్ పరిధిలోని విజయ గార్డెన్స్‌లో త్వరలో పర్యటించి కాలనీలో ఉన్న సమస్యలకు పరిష్కారం చూపుతానని ఎల్‌బీనగర్ ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి పేర్కొన్నారు. నాగోలు డివిజన్ బండ్లగూడ పరిధిలోని విజయగార్డెన్స్ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు శనివారం వివిధ సమస్యలపై ఎమ్మెల్యేను కలిసి వినతిపత్రం అందజేశారు. కాలనీలో వరదనీరు పారేందుకు గతంలో నిర్మించిన డ్రైయిన్ సరిపోకపోవడంతో మురుగు ఏరులై పారుతుందని నూతన డ్రెయిన్ నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని వినతిలో కోరారు. వినతి ఇచ్చిన వారిలో చిరంజీవి, మోహన్, మల్లారెడ్డి, నర్సింహాచారి, రాజేశ్వర్, సూర్యనారయణరెడ్డి, అనంతశర్మ, చంద్రమౌళి పాల్గొన్నారు.



ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి వినతిపత్రం ఇస్తున్న కాలనీవాసులు

ఓపెన్ జిమ్ ప్రారంభం



ఓపెన్ జిమ్‌ను ప్రారంభిస్తున్న కార్పొరేటర్

నాగోలు: వ్యాయామంతో ఆరోగ్యం పదిలంగా ఉంటుందని నాగోలు కార్పొరేటర్ చింతల అరుణ సురేందర్ యాదవ్ సూచించారు. డివిజన్ పరిధిలోని మమతనగర్ రోడ్డు నెంబర్1/ఉలో ఏర్పాటు చేసిన ఓపెన్ జిమ్‌ను శనివారం ఆమె సిఐ సూర్యనాయక్‌తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ.. కాలనీ వాసులు ప్రతిరోజు వ్యాయామం చేసుకునే విధంగా ఏర్పాటు చేసిన ఓపెన్ జిమ్‌ను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో శ్రీధర్, ప్రభావతి, సురేఖ, శ్రీనివాస్, రామునోహన్, కార్తీక్, మహేష్ శెట్టి, శ్రీలత పాల్గొన్నారు.

రోడ్డు పనులకు భూమిపూజ



పనులకు భూమిపూజ చేస్తున్న కార్పొరేటర్

చైతన్యపురి: గడ్డిఅన్నారం డివిజన్‌లో రూ.70 లక్షల నిధులతో చేపట్టబోయే బీటీ రోడ్డు పనులకు శనివారం కార్పొరేటర్ బద్దం ప్రేమ్‌మహేశ్వర్‌రెడ్డి భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బీటీ రోడ్డు చాలా కాలంగా పాడైపోయి ప్రజలకు అసౌకర్యం కలిగిస్తుందని, అందుకే జీహెచ్‌ఎంసీ నిధులు మంజూరు చేయించి పనులు ప్రారంభించామన్నారు. పీఅండ్‌టీ కాలనీ, శంకేశ్వరబజార్, నుంచి కోదండరాంనగర్, శారదా నగర్ వరకు సుమారు 800 మీటర్ల బీటీ రోడ్డు వేయటం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో జీహెచ్‌ఎంసీ ఏఈ రూప, వర్క్ ఇన్‌స్పెక్టర్ వెంకటేశ్, కాలనీ అధ్యక్షుడు అశోక్, కాలనీవాసులు మున్నాయాదవ్, లావణ్య, అశోక్, నర్సింగ్, భరత్, నాయకులు రాంరెడ్డి, ఓంకార్, జయప్రకాష్, శ్రవణ్, రాజేశ్వరి, శ్రీకాంత్, సిరిరెడ్డి, మధు, శ్రీలక్ష్మి పాల్గొన్నారు.

పోచమ్మకు పట్టువస్త్రాల సమర్పణ

మన్సూరాబాద్: నాగోలు డివిజన్ పరిధి శ్రీసాయినగర్‌కాలనీలోని శ్రీదుర్గాదేవి ఆలయం నుంచి మన్సూరాబాద్ పోచమ్మదేవికి శుక్రవారం పట్టువస్త్రాలు సమర్పించారు. దుర్గాదేవి దేవాలయం నుంచి పోతరాజుల విన్యాసాలు, శివసత్తుల పూనకాలతో ఫలహారంబండి ఊరేగింపుతో పట్టు వస్త్రాలను పోచమ్మతల్లికి సమర్పించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ పోచబోయిన గణేష్‌యాదవ్, యాదగిరి, హనుమంతరావు, మురళీ, అజయ్, రమణమూర్తి పాల్గొన్నారు.

విద్యాసంస్థల బంద్ విజయవంతం చేయాలి

మలక్‌పేట: విద్యా రంగ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ వామపక్ష విద్యార్థి సంఘాలు ఈ నెల 23న చేపట్టిన రాష్ట్ర వ్యాప్త విద్యాసంస్థల బంద్ వాల్‌పోస్టర్‌ను శనివారం దిల్‌సుఖ్‌నగర్‌లో విడుదల చేశారు.సీ కార్యక్రమానికి పీడీఎస్‌యూ గ్రేటర్ అధ్యక్షుడు మంద నవీన్, ప్రధాన కార్యదర్శి గణేష్, రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు సైదులు, ఎస్‌ఎఫ్ఐ రంగాజిల్లా కార్యదర్శి శంకర్, ఏఐఎస్‌ఎఫ్ హైద్రాబాద్ జిల్లా అధ్యక్షుడు చైతన్య యాదవ్ హాజరై మాట్లాడారు. కాంగ్రెస్ సర్కార్ అధికారంలో వచ్చి రెండేళ్లు కావస్తున్నా పెండింగ్ బకాయిలు విడుదల చేయకపోవడం బాధాకరమన్నారు. జాతీయ నూతన విద్యావిధానాన్ని రద్దు చేస్తూ అసెంబ్లీలో తీర్మానం చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో నాయకులు నాగరాజు, నరేష్, ఉదయ్, శ్రీకాంత్, రాజు తదితరులు పాల్గొన్నారు.

వ్యసనాలకు దూరంగా ఉండాలి

సైదాబాద్: విద్యార్థులు వ్యసనాలకు దూరంగా ఉంటేనే ఉజ్వల భవిష్యత్‌ను అందుకుంటారని సేఫ్ ఫౌండేషన్ ప్రతినిధి జటావత్ శ్రీను అన్నారు. శనివారం ఫౌండేషన్ ప్రతినిధులు సైదాబాద్ డివిజన్ శంకేశ్వరబజార్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 9, 10వ తరగతి విద్యార్థులకు డ్రగ్స్‌పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మొదట్లో స్నేహితుల ప్రోద్బలంతో సరదాగా మొదలయ్యే వ్యసనాలు జీవితాలను ఛిన్నాభిన్నం చేస్తాయన్నారు. విద్యార్థులు, యువత డ్రగ్స్ తదితర మత్తు పదార్థాలకు దూరంగా ఉండి డ్రగ్స్ రహిత సమాజ సాధనకు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ సుకన్య, దివ్యరేఖ, ఫౌండేషన్ ప్రతినిధులు పావని, వల్లీ, సాహెబ్, వినయ్ పాల్గొన్నారు.



అవగాహన కల్పిస్తున్న ఫౌండేషన్ సభ్యులు

ఉచిత వైద్య శిబిరానికి స్పందన

మన్సూరాబాద్: డివిజన్ పరిధి ప్రగతినగర్‌కాలనీలో ఆదర్శ సీనియర్ సీటిజన్స్ భవనంలో ఈవ్య హాస్పిటల్స్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరాన్ని మన్సూరాబాద్ కార్పొరేటర్ కొప్పుల నర్సింహారెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ.. సీనియర్ సిటీజన్స్ తమ ఆరోగ్య రక్షణకు తరచూ వైద్యులను సంప్రదించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ మల్లికార్జునరావు, సుధీర్‌రెడ్డి, వీరారెడ్డి, సత్యనారాయణ, రాంరెడ్డి, సోమిరెడ్డి, బ్రహ్మారెడ్డి, రాంచంద్రారెడ్డి, సత్యనారాయణరావు పాల్గొన్నారు.

బోనాల ఏర్పాట్లు పరిశీలన

మన్సూరాబాద్‌లోని పోచమ్మ దేవాలయ వద్ద బోనాల ఉత్సవాల ఏర్పాట్లను కార్పొరేటర్ కొప్పుల నర్సింహారెడ్డి శనివారం పరిశీలించి మాట్లాడారు. బోనాల పండుగ నేపథ్యంలో ఆలయాల వద్ద బోనం సమర్పించే భక్తుల వద్ద భోజనం, కోడి, మేకకు టికెట్టు అంటూ డబ్బులు వసూల్ చేయవద్దని సూచించారు. ప్రభుత్వం పండుగ నిర్వహణకు ప్రతి దేవాలయానికి డబ్బులు ఇవ్వటం జరిగిందని, భక్తుల నుంచి ఏలాంటి రుసుం వసూలు చేయరాదన్నారు.



వైద్య పరీక్షలు చేయించుకుంటున్న కొప్పుల నర్సింహారెడ్డి

సత్కారం

వనస్థలిపురం: బోనాల పండుగను పురస్కరించుకుని కాలనీలో ఉన్న అమ్మవారి ఆలయం ముందు ఉన్న డ్రైనేజీ సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకున్న జలమండలి మేనేజర్ శ్రీనివాస్, అందుకు సహకరించిన వనస్థలిపురం డివిజన్ బీఆర్ఎస్ అధ్యక్షుడు చింతల రవికుమార్‌ను గుంటి జంగయ్యనగర్ కాలనీ వాసులు శనివారం సత్కరించారు. అమ్మవారి ఆలయం ముందు కొన్నాళ్లుగా డ్రైనేజి సమస్య తీవ్రంగా ఉండడంతో కాలనీవాసులు చింతల రవికుమార్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డిని కలిసి సమస్యను వివరించగా ఆయన జలమండలి అధికారులతో మాట్లాడి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకున్నారని కాలనీవాసులు తెలిపారు.

వరద కాలువ పనులు వేగవంతం చేయాలి



పనులు పరిశీలిస్తున్న మధుసూదన్‌రెడ్డి

చంపాపేట: చంపాపేట డివిజన్ ఉదయ్‌నగర్ కాలనీలో ఇప్పటికే ప్రారంభించిన వరదనీటి కాలువ పనులు వేగవంతం చేయాలని కార్పొరేటర్ వంగ మధుసూదన్‌రెడ్డి సూచించారు. శుక్రవారం సాయంత్రం కురిసిన కుండపోత వర్షానికి నీట మునిగిన కాలనీల్లో శనివారం ఆయన పర్యటించి మాట్లాడారు. వరదనీటి కాలువ, రోడ్డు ఏర్పాటు పనులకు అడ్డుగా ఉన్న ఎలాంటి అక్రమ నిర్మాణాలను తొలగించి పనులు వేగవంతం చేయాలన్నారు. కాలనీల్లో అభివృద్ధి పనులు జరిగేటప్పుడు స్థానికులకు అసౌకర్యంగా ఉంటుందని సంయమనం పాటించి అభివృద్ధికి సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సర్కిల్ టౌన్‌ప్లానింగ్ అధికారులు ప్రతాప్, అర్చన, ఏఈ సురేష్, నాయకులు రవీందర్‌రెడ్డి, దశరథగౌడ్, శ్రీధర్, శ్రీకాంత్, కాలనీ సంక్షేమ సంఘ ప్రతినిధులు జనార్ధన్‌రెడ్డి, విశ్వం, వేణు, సుధాకర్‌రెడ్డి, నరసింహా, గంగాధర్, భూపతిరెడ్డి పాల్గొన్నారు.